క్లుప్తంగా

ట్రాఫిక్ పాయింట్ ఏర్పాటు పరిశీలన



కాజీపేట అర్బన్ : హంటర్‌రోడ్డులోని న్యూశా యంపేట చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ ఏర్పాటు కోసం సోమవారం ట్రాఫిక్ సీఐ నాగ బాబు, కార్పొరేటర్ మామిండ్ల రాజు స్థలాన్ని పరిశీలించారు. ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ లేక పోవడంతో ఇష్టారీతిన వాహనాలు వెళ్తున్నం దున ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయ న్నారు. ప్రమాదాలను నివారించాలని కార్పొరే టర్ ట్రాఫిక్ సీఐకి తెలిపారు. ఉన్నతాధికారు లకు తెలియజేసి సిగ్నల్ పాయింట్ ఏర్పాటుకు కృషి చేస్తానని సీఐ తెలిపారు.

మోదీ పాలనలోనే అభివృద్ధి

హన్మకొండ : ప్రధాని నరేంద్ర మోదీ పాలన లో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుం దని 59వ డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత అన్నారు. గావ్ చలో.. బస్తీ చలో కార్యక్రమం లో భాగంగా సోమవారం హనుమకొండ కనక దుర్గ కాలనీ పార్క్‌లో వాకర్స్‌ను కలిశారు.

ఆర్థికసాయం



రామన్నపేట : ఇటీవల జరిగిన రోడ్డు ప్రమా దంలో గాయపడిన కోరుట్ల ప్రభుత్వ పాలిటె క్నిక్ కళాశాల మ్యాథ్స్ లెక్చరర్ పుప్పాల అర్చ నకు సోమవారం వరంగల్ ప్రభుత్వ పాలిటెక్ని క్ కళాశాల పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షు డు ఈ.వీ శ్రీనివాస్‌రావు, కోస్గి ప్రభుత్వ ఇంజ నీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసులు, లెక్చరర్ సత్యనారాయణ, హనుమకొండ జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దాసరి మురళీధర్‌రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. చి కిత్స కోసం బాధి తురాలికి రూ.30 వేల ఆర్థికసాయాన్ని వారు అందజేశారు. అక్షయ్‌కుమార్, పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

హసన్‌పర్తి: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగా హన కలిగి ఉండాలని సఖి లీగల్ కౌన్సిల్ శ్రీ దేవి అన్నారు. మండలంలోని సీతానాగారంలో సఖి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సఖి వన్‌స్టాప్ సెంటర్, సర్వోదయ యూత్ ఆర్గ నైజేషన్, మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కార్య క్రమంలో ఆమె మాట్లాడుతూ సఖి అందజే స్తున్న సేవల గురించి వివరించారు.

పే అండ్ యూజ్ టాయిలెట్స్ ప్రారంభం

కాజీపేట రూరల్ : కాజీపేట జంక్షన్‌లో సోమ వారం ప్రయాణికుల సౌకర్యార్థం పే అండ్ యూజ్ టాయిలెట్స్‌ను ప్రారంభించి వినియో గంలోకి తీసుకొచ్చినట్లు రైల్వే చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ సజ్జన్‌లాల్ తెలిపారు. జంక్షన్ అ మృత్‌భారత్ స్టేషన్ స్కీం ఆధునీకీకరణ నిర్మా ణ పనుల్లో భాగంగా ఇ–పే అండ్ టాయిలె ట్స్‌ను ప్రయాణికులకు అందుబాటులోకి తీసు కవచ్చినట్లు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

ఖిలా వరంగల్ : వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కరీమాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి అదృశ్యమైనట్లు సీఐ వెంకటరత్నం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. కరీమా బాద్‌కు చెందిన మాడిశెట్టి రంజిత్ వ్యవసాయ మార్కెట్లో గుమస్తాగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈనెల 10న ఉదయాన్నే మా ర్కెట్ వెళ్లి వస్తానని భార్య నవ్యకు చెప్పి ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. బంధువులు, స్నేహి తులు ఇళ్లల్లో ఎంత వెతికినా ఆచూకీ లభించ లేదు. భార్య నవ్య ఫిర్యాదు మేరకు సోమవా రం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

30న ఆడిషన్స్

నయీంనగర్ : ఈ నెల 30న హరిత కాకతీయ హోటల్‌లో మూవీ ఆడిషన్స్, కాంపిటీషన్స్ జ రుగుతాయని, భారీ నగదు బహుమతులు ఉం టాయని శ్రీదుర్గా నృత్యాలయం నిర్వాహకు రాలు గంప శైలజ తెలిపారు. సోమవారం హ నుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మెమెంటో, సర్టిఫికెట్‌తో పాటు ఆడియో రిలీజ్ ఫంక్షన్‌కి ఎంట్రీ పాస్ ఇస్తారని తెలిపారు.

మజ్జిగ పంపిణీ

వరంగల్: కాశిబుగ్గలోని లక్ష్మీగణపతి సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో సోమవారం వే ముల కనకయ్య– కళావతిల జ్ఞాపకార్థం ఆయ న కుమారుడు నాగరాజు–రమాదేవి దంపతు లు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమములో సంఘం అధ్యక్షులు వంగరి రాంప్రసాద్, కోశా ధికారి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

హన్మకొండ చౌరస్తా : రెడ్డికాలనీలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న స్థానికులు



న్యూశాయంపేట : అంబేడ్కర్ కూడలిలో నివాళులర్పిస్తున్న తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు



భీమారంలో..



హన్మకొండ : టీజీ ఎన్పీడీసీఎల్ ఆఫీసులో..



మడికొండలో..



రాజ్యాంగ నిర్మాతకు ఘననివాళి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వ హించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భం గా అంబేడ్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి, నెట్‌వర్క్



ఖిలావరంగల్ : పీటీసీలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ



హసన్‌పర్తిలో..



హన్మకొండ చౌరస్తా : కొత్తూరులో..



హన్మకొండ అర్బన్ : నివాళులర్పిస్తున్న టీఎన్జీవోస్ నాయకులు



వరంగల్ : నివాళులర్పిస్తున్న మాల కులస్తులు



రామన్నపేట : ఐఎన్‌టీయూసీ 3194 ఎంజీఎం బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో..



హనుమకొండ : బీఆర్ఎస్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న దాస్యం వినయ్‌భాస్కర్



కాజీపేట అర్బన్ : నిట్‌లో..



వరంగల్ లీగల్ : బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



కాజీపేట రూరల్ : రైల్వే ఇనిస్టిట్యూట్ ప్రాంగణంలో..



హనుమకొండ : బీజేపీ కార్యాలయంలో



వరంగల్ : వీకేర్ సొసైటీ ఆధ్వర్యంలో..



కాజీపేట : 63వ డివిజన్‌లో నివాళులర్పిస్తున్న జంగా రాఘవరెడ్డి



నివాళులర్పిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు



నయీంనగర్: : ప్రెస్‌క్లబ్‌లో..



కేయూలో నివాళులర్పిస్తున్న వీసీ, రిజిస్ట్రార్



నివాళుర్పిస్తున్న బైరి రవి కృష్ణ గౌడ్, వేణుగోపాల్



న్యూశాయంపేట : నివాళులర్పిస్తున్న ప్రభాకర్‌రెడ్డి



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్



సెల్యూట్ చేస్తున్న కమాండెంట్ రాంప్రకాశ్



వరంగల్ : మున్సిపల్ కార్యాలయం వద్ద



శివనగర్‌లోని సీపీఐ కార్యాలయంలో ..



నివాళులర్పిస్తున్న టీపీటీఎఫ్‌బాధ్యులు



పింగిళి కళాశాలలో నివాళులర్పిస్తున్న యాదగిరి



కాశిబుగ్గలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, పక్కన ఎమ్మెల్సీ సారయ్య

జార్జిరెడ్డి స్ఫూర్తితో ముందుకెళ్లాలి

కేయూ క్యాంపస్ : పీడీఎస్‌యూ వ్యవస్థాపకులు, ప్రగతిశీల విద్యార్థి ఉద్యమనేత ఓయూ అరుణతార జార్జిరెడ్డి స్ఫూర్తితో విద్యార్థులు ముందుకెళ్లాలని కేయూ రిటైర్డ్ ఆచార్యులు సిహెచ్ దినేష్‌కుమార్ కోరారు. సోమవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జార్జిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని యూనివ ర్సిటీలో జార్జిరెడ్డి అమరత్వాన్ని స్మరించుకుంటూ యూనివర్సిటీలో మార్నింగ్‌వాక్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మొదటిగేట్‌వద్ద ఇ వాక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. విద్య కాషాయీకరణకు, విద్యారంగ సమ స్యల పరిష్కారానికి పోరాడాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు బి.నర్సింహారావు, పూర్వ విద్యార్థులు, బార్ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు తీగల జీవన్, న్యూడెమోక్రసీ నాయకులు అప్పారావు, ముల కరవి, పీడీఎస్‌యూ రాష్ట్రనాయకులు పాల్గొన్నారు.

ఖిలా వరంగల్ : పీడీఎస్‌యూ వ్యవస్థాపకులు, ఉస్మానియా అరుణ తార జార్జిరెడ్డి 53వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఖిలా వరంగల్ కోటలో పీడీఎస్‌యూ పూర్వపు విద్యార్థుల ఆధ్వర్యంలో



ఖిలావరంగల్ : కోటలో కాగడాలతో నిరసన చేపడుతున్న పీడీఎస్‌యూ పూర్వ విద్యార్థులు

కాగడాల ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. ముఖ్య అతిథులుగా పీడీఎస్‌యూ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు సంగోజు రవి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తీగల జీవన్‌గౌడ్ హాజరై కాగడాల ప్రదర్శనలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు విద్యా ర్థులు వేణుమాధవ్, సుధాకర్ , వెంకన్న, కుమార స్వామి, నరేష్, మైదం పాణి, నరసింహారావు, రాచ కొండ రంజిత్, హర్షవర్ధన్, తదితరులు పాల్గొన్నారు

విద్యతోనే ప్రగతి



విద్యార్థినికి ఉపకరణం అందజేస్తున్న ఫౌండేషన్ బాధ్యులు

విద్యారణ్యపురి : విద్య ద్వారానే ప్రగతిని సాధించగ లుగుతారని అనాథల అవసరాలను తీర్చేందుకు విద్య ఫౌండేషన్‌ను స్థాపించామని ఫౌండేషన్ వ్యవ స్థాపకులు బిల్ల మహేందర్ అన్నారు. సోమవారం వడ్డెపల్లిలోని ఒయాసిస్ అనాథాశ్రమంలో ఫౌండే షన్ 11వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుబేదారిలోని దివ్యాంగ బాలిక వసతిగృహంలో చదువుతున్న వి ద్యార్థిని కరిష్మాబేగంకు ఫౌండేషన్ ద్వారా రూ.11 వేలు విలువచేసే ఉపకరణాన్ని అందజేశారు. అనంతరం ఫౌండేషన్ సభ్యురాలు వెలుదండి లీల పుట్టిన రోజుసందర్భంగా ఆశ్రమంలోని విద్యార్థు లకు భోజన సదుపాయం కల్పించారు.

రాజ్యాంగ పరిరక్షణకు పార్టీ ఎంతకైనా తెగిస్తుంది

● ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నయీంనగర్ : రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ పాలన చేయాల్సిన పాల కులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారని, అం బేడ్కర్ రచించిన భారత రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా తెగిస్తుందని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలంటూ సోమవారం 52, 53, 54 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కేయూ జంక్షన్ నుంచి పెట్రోల్‌పంప్ జంక్షన్ వరకు నిర్వహించారు. కార్య క్రమంలో ఎంపీ కడియం కావ్య, డీసీసీ అధ్యక్షు



రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, స్వర్ణ, తదితరులు

రాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రు పాషా, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి, ఈవీ శ్రీనివాస్, బెల్లయ్య నాయక్, కార్పొరేటర్ రజిత శ్రీనివాస్, కావ్య మహేందర్, సుగుణాకర్‌రెడ్డి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మే 6న ‘భద్రకాళి’లో నాయీబ్రాహ్మణుల సేవ



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయీబ్రాహ్మణుల సంఘం ప్రతినిధులు

హన్మకొండ కల్చరల్ : భద్రకాళి దేవాలయంలో జరుగనున్న శ్రీభద్రకాళి భద్రేశ్వరుల కల్యాణబ్రహ్మో త్సవాల్లో మే 6న నాయీబ్రాహ్మణుల కుల సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి సేవ, పూజా కార్యక్రమా లు నిర్వహించనున్నారు. ఈ మేరకు సోమవారం భద్రకాళి ఆలయం ఆవరణలో కార్యక్రమ ఆహ్వాన కమిటీ అధ్యక్షుడు నాగవెల్లి సురేష్‌కుమార్, హనుమ కొండ నాయీబ్రాహ్మణ పొదుపు పరపతి సంఘం లిమిటెడ్ కార్యవర్గం అధ్యక్షతన కార్యక్రమ సంబం ధిత కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ మే 6న మంగళవారం ఉదయం 9గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు దేవాలయంలో జరిగే సేవా కార్యక్రమాల్లో కులబం ధువులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ కన్వీనర్ సూర్యప ల్లి శ్రీనివాస్, డాక్టర్ జగదీష్, జీవనాథం, తూముల సాంబయ్య, సంఘం ప్రతినిధులు నరేందర్, రమే ష్, సతీష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బీవీపీని బలోపేతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సుధీర్‌కుమార్

విద్యారణ్యపురి: సామాజికసేవ కార్యక్రమాలతో ముందుకెళ్తున్న భారత వికాస్ పరిషత్‌ను మరింత గా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని బీవీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డి సుధీర్‌కుమార్ అన్నారు. సోమవారం హనుమకొండలోని డెఫడైల్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన బీవీపీ జిల్లాస్థాయి సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఏడాదిలో వివిధ సామాజిక సేవాకార్యక్రమాలు గణనీయంగా నిర్వహించారన్నారు. బీవీపీ జిల్లా ప్రధాన కార్యద ర్శి కె సత్యనారాయణ మాట్లాడుతూ బీవీపీ పది మంది రైతులకు ఒక్కో పవర్‌స్ప్రేయర్ చొప్పున 100 మంది రైతులు కలిపి 10 పవర్‌స్ప్రేయర్లను పంపిణీ చేశామన్నారు. అలాగే పలువురి దివ్యాంగులకు కృ త్రిమ అవయాలను ఉచితంగా అందజేసినట్లు నివే దికను సమర్పించారు.

రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న పాలకులు

విద్యారణ్యపురి : భారత రాజ్యాంగానికి మనువాద పాలకులు తూట్లు పొడుస్తున్నారని ప్రాథమిక హ క్కులకు భంగం కలుగుతుందని అభ్యుదయ రచ యితల సంఘం (అరసం) రాష్ట్ర ఉపాధ్యక్షుడు నిధి అన్నారు. సోమవారం హనుమకొండలో సీపీఐ కా ర్యాలయంలో అరసం అధ్యక్షుడు బూర భిక్షపతి అ. ధ్యక్షతన నిర్వహించిన భారత రాజ్యాంగం పరిరక్ష ణ ఆవశ్యకతపై సదస్సును, కవి సమ్మేళనం నిర్వ హించారు.

అయ్యప్ప భక్తసేవాశ్రమంలో ప్రత్యేకపూజలు

హన్మకొండ కల్చరల్ : వరంగల్ భద్రకాళి రోడ్‌లోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి భక్తసేవాశ్రమంలో సోమవారం (విషు) తమిళ్ ఉగాది పర్వదినాన్ని పు రస్కరించుకుని దేవాలయ వ్యవస్థాపకులు టీఆర్ బాలసుబ్రమణ్యశర్మ, నిర్వాహక అర్చకులు గణప తిశర్మ ఆధ్వర్యంలో ఉదయం 3 గంటల నుంచి స్వామివారికి పంచామృతాలతో, విశేషద్రవ్యాలతో అభిషేకాలు, పూజలు, మహారాజకిరీట ఆభరణ అలంకరణ, మహామంగళ కర్పూరనీరాజనం చేశారు.

ప్రపంచానికే మార్గదర్శకం చేసిన అంబేడ్కర్



మాట్లాడుతున్న కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి

కేయూ క్యాంపస్ : ప్రపంచానికే మార్గదర్శకం చేసన భారత రాజ్యాంగ నిర్మాత అట్టడుగు బలహీనవ ర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ స్ఫూర్తితో అందరు కూ డా ఎదగాలని కాకతీయ యూనివర్సిటీ వీసీ ఆచా ర్య కె.ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఎస్సీ, ఎస్టీసెల్ ఆధ్వర్యంలో సెనేట్ హాల్‌లో నిర్వ హించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.అం బేడ్కర్ గొప్పదార్శనికుడన్నారు.ఈ సమావేశంలో ప్రముఖ అంబేడ్కరిస్టు డాక్టర్ కోయి కోటేశ్వర్‌రావు దిరెలవెంట్ ఆఫ్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఐడియాలజీ ప్రెసెంట్ సెనరియో అనే అంశంపై కీల కపోన్యాసం చేశారు. రిజిస్ట్రార్ రామచంద్రం, ఎస్సీ, ఎస్టీ, సెల్ డైరెక్టర్ డాక్టర్ రాజు, కేయూ పాలకమం డలి సభ్యులు, కేయూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సం ఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ నారాయణ, జనరల్ సెక్ర టరీ డాక్టర్ పుల్లా శ్రీనివాస్ మాట్లాడారు. 2024 నుంచి 2025 వరకు పీహెచ్‌డీలు సాధించిన వారిని వీసీ, రిజిస్ట్రార్, పాలక మండలి సభ్యులు సన్మానిం చి మెమెంటోలు అందజేశారు. తొలుత వీసీ, రిజిస్ట్రార్ దూరవిద్యాకేంద్రం ప్రాంగణంలోని అంబే డ్కర్ విగ్రహాలకు, నేటీహాల్‌లో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్‌లో విద్యార్థుల ప్రతిభ

ఖిలా వరంగల్ : వరంగల్ కిక్ బాక్సింగ్ సెక్రటరీ ఇమ్మడి సంజీవ్‌కుమార్, కల్లెపు సతీష్ చంద్ర, లోహి త్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల నగరంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో కారంపూడి ఆర్యన్, రిషికేష్ గోల్డ్, సిల్వర్ పతకాలు సాధించి ప్రతిభ చాటారు. సోమవారం వరంగల్ ఫోర్ట్ రోడ్డు భూపేష్‌నగర్‌లో విద్యార్థులను కిక్ బాక్సింగ్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షుడు కరాటే ప్రభాకర్ ప్రశంసాప త్రాలు, మెమెంటోలు అందజేసి అభినందించారు.

డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించే వరకు పోరాడుతాం

దేశాయిపేట : వరంగల్ తూర్పు జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరాహారదీక్షలకు తమ వంతుగా మద్దతు ఎల్లప్పుడు ఉంటుందని సీనియర్ జర్నలిస్టులు జక్కుల విజయ్, సంగోజు రవి, త దితరులు అన్నారు. సోమవారం దేశాయిపేటలో నిర్మించిన డబుల్ బెడ్‌రూంల వద్ద జర్నలిస్టు అజయ్ నేతృత్వంలో చేపట్టిన నిరాహారదీక్షల శిబిరాన్ని పలువురు జర్నలిస్టులు, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమా ర్‌లు సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ తన పద వీకాలం ఇళ్ల నిర్మాణం పూర్తయినప్పటికి సాంకేతిక కారణాలతో కేటాయింపులు జరగలేదని, అంత లోనే ఎన్నికలు రావడంతో పెండింగ్‌లో పడ్డాయ న్నారు. జర్నలిస్టులకు ఈ ఇళ్లను కేటాయించేందుకు అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టేందు కు సైతం సిద్ధమన్నారు. బీజేపీ రవికుమార్ మాట్లా డుతూ నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులం దరికి నిర్మించిన డబుల్ బెడ్‌రూంలను కేటాయిం చేందుకు కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకు లు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



దేశాయిపేట డబుల్‌బెడ్‌రూం ఇళ్ల వద్ద దీక్ష చేస్తున్న జర్నలిస్టులు